# యెహెజ్కేలు 1 వ అధ్యాయము

**1** ముప్పదియవ సంవత్సరము నాలుగవ నెల అయిదవ దినమున నేను కెబారు నదీప్రదేశమున చెరలోని
వారి మధ్య కాపురముంటిని; ఆ కాలమున ఆకాశము తెరబడగా దేవునిగూర్చిన దర్శనములు నాకు కలిగెను. 2
యెహోయాకీము చెరపట్టబడిన అయిదవ సంవత్సరము ఆ నెలలో అయిదవ దినము కల్దీయుల దేశమందున్న
కెబారు నదీప్రదేశమున యెహోవా వాక్కు బూజీ కుమారుడును యాజకుడునగు యెహెజ్కేలునకు ప్రత్యక్షము
కాగా3 అక్కడనే యెహోవా హస్తము అతనిమీదికి వచ్చెను. 4 నేను చూడగా ఉత్తర దిక్కునుండి తుపాను
వచ్చుచుండెను; మరియు గొప్ప మేఘమును గోళమువలె గుండ్రముగా ఉన్న అగ్నియు కనబడెను, కాంతి దానిచుట్టు
ఆవరించియుండెను; ఆ అగ్నిలోనుండి కరగబడినదై ప్రజ్వలించుచున్న యపరంజివంటి దొకటి కనబడెను. 5
దానిలోనుండి నాలుగు జీవుల రూపములుగల యొకటి కనబడెను, వాటి రూపము మానవ స్వరూపము వంటిది.
6 ఒక్కొక్క దానికి నాలుగు ముఖములును నాలుగు రెక్కలును గలవు. 7 వాటి కాళ్లు చక్కగా నిలువబడినవి, వాటి
అరకాళ్లు పెయ్యకాళ్లవలె ఉండెను, అవి తళతళలాడుఇత్తడివలె ఉండెను. 8 వాటి నాలుగు ప్రక్కలరెక్కల క్రింద
మానవ హస్తముల వంటి హస్తములుండెను, నాలుగింటికిని ముఖములును రెక్కలును ఉండెను. 9 వాటి రెక్కలు
ఒకదానికొకటి కలిసికొనెను, ఏ వైపునకైనను తిరుగక అవన్నియు చక్కగా నెదుటికి పోవుచుండెను. 10 ఆ నాలుగింటి
యెదుటి ముఖరూపములు మానవ ముఖము వంటివి, యెడమపార్శ్వపు ముఖములు ఎద్దుముఖము వంటివి.
నాలుగింటికి పక్షిరాజు ముఖమువంటి ముఖములు కలవు. 11 వాటి ముఖములును రెక్కలును వేరువేరుగా
ఉండెను, ఒక్కొక్క జీవి రెక్కలలో ఒక రెక్క రెండవ జతలో ఒకదానితో కలిసియుండెను; ఒక్కొక్క జత రెక్కలు వాటి
దేహములను కప్పెను. 12 అవన్నియు చక్కగా ఎదుటికి పోవుచుండెను, అవి వెనుకకు తిరుగక ఆత్మయే వైపునకు
పోవుచుండునో ఆ వైపునకే పోవుచుండెను. 13 ఆ జీవుల రూపములు మండుచున్న నిప్పులతోను దివిటీలతోను
సమానములు; ఆ అగ్ని జీవుల మధ్యను ఇటు అటు వ్యాపించెను, ఆ అగ్ని అతికాంతిగా ఉండెను అగ్నిలోనుండి
మెరుపు బయలుదేరుచుండెను. 14 మెరుపు తీగెలె కనబడు రీతిగా జీవులు ఇటు అటు తిరుగుచుండెను. 15 ఈ
జీవులను నేను చూచుచుండగా నేలమీద ఆ నాలుగింటి యెదుట ముఖముల ప్రక్కను చక్రమువంటిదొకటి
కనబడెను. 16 ఆ చక్రముల యొక్క రూపమును పనియు రక్తవర్ణపు రాతివలె నుండెను, ఆ నాలుగును ఒక్కవిధముగానే
యుండెను. వాటి రూపమును పనియు చూడగా చక్రములో చక్రమున్నట్టుగా ఉండెను. 17 అవి జరుగునప్పుడు
నాలుగు ప్రక్కలకు జరుగుచుండెను, వెనుకకు తిరుగకయే జరుగుచుండెను. 18 వాటి కైవారములు మిక్కిలి
యెత్తుగలవై భయంకరముగా ఉండెను, ఆ నాలుగు కైవారములు చుట్టు కండ్లతో నిండియుండెను. 19 ఆ జీవులు
కదలగా ఆ చక్రములును వాటి ప్రక్కను జరిగెను, అవి నేలనుండి లేచినప్పుడు చక్రములు కూడ లేచెను. 20 ఆత్మ
యెక్కడికి పోవునో అక్కడికే, అది పోవలసిన వైపునకే అవియు పోవుచుండెను; జీవికున్న ఆత్మ, చక్రములకును
ఉండెను గనుక అవి లేవగానే చక్రములును లేచుచుండెను. 21జీవికున్న ఆత్మ చక్రములును జరుగుచుండెను,
అవి నిలువగా ఇవియు నిలిచెను, అవి నేలనుండి లేవగా ఇవియు వాటితోకూడ లేచెను. 22 మరియు జీవుల
తలలపైన ఆకాశమండలము వంటి విశాలత యున్నట్టుండెను. అది తళతళలాడు స్ఫటికముతో సమానమై వాటి

తలలకు పైగా వ్యాపించియుండెను. 23 ఆ మండలమువంటి దాని క్రింది జీవుల రెక్కలలో రెండేసి యొకదాని
ప్రక్క ఒకటిపైకి చాపబడి యుండెను, రెండేసి వాటి దేహములు కప్పుచుండెను, ఈ తట్టున నున్న జీవులకును ఆ
తట్టుననున్న జీవులకును, అనగా ప్రతి జీవికిని ఆలాగున రెక్కలుండెను. 24 అవి జరుగగా నేను వాటి రెక్కల
చప్పుడు వింటిని; అది విస్తారమైన ఉదకముల ఘోషవలెను సర్వశక్తుడగు దేవుని స్వరమువలెను దండువారు
చేయు ధ్వనివలెను ఉండెను, అవి నిలుచునప్పుడెల్ల తమ రెక్కలను వాల్చుకొనుచుండెను. 25 అవి నిలిచి రెక్కలను
వాల్చునప్పుడు వాటి తలలకు పైగా నున్న ఆకాశ మండలమువంటి దానిలోనుండి శబ్దము పుట్టెను. 26 వాటి
తలలపైనున్న ఆ మండలముపైన నీలకాంతమయమైన సింహాసనమువంటి దొకటి కనబడెను; మరియు ఆ
సింహాసనమువంటి దానిమీద నరస్వరూపియగు ఒకడు ఆసీనుడైయుండెను. 27 చుట్టు దాని లోపట కరుగుచున్న
యిత్తడియు అగ్నియు నున్నట్టు నాకు కనబడెను. నడుము మొదలుకొని మీదికిని నడుము మొదలుకొని దిగువకును
ఆయన అగ్ని స్వరూపముగా నాకు కనబడెను, చుట్టును తేజోమయముగా కనబడెను. 28 వర్ష కాలమున కనబడు
ఇంద్రధనస్సు యొక్క తేజస్సువలె దాని చుట్టునున్న తేజస్సు కనబడెను ఇది యెహోవా ప్రభావ స్వరూప దర్శనము.
నేను చూచి సాగిలపడగా నాతో మాటలాడు ఒకని స్వరము నాకు వినబడెను.

## Ezekiel 1

1Now it came to pass in the thirtieth year, in the fourth month, in the fifth day of the month, as I was among the captives by the river of Chebar, that the heavens were opened, and I saw visions of God.

2In the fifth day of the month, which was the fifth year of king Jehoiachin's captivity,

3The word of the LORD came expressly unto Ezekiel the priest, the son of Buzi, in the land of the Chaldeans by the river Chebar; and the hand of the LORD was there upon him.

4And I looked, and, behold, a whirlwind came out of the north, a great cloud, and a fire infolding itself, and a brightness was about it, and out of the midst thereof as the colour of amber, out of the midst of the fire.

5Also out of the midst thereof came the likeness of four living creatures. And this was their appearance; they had the likeness of a man.

6And every one had four faces, and every one had four wings.

7And their feet were straight feet; and the sole of their feet was like the sole of a calf's foot: and they sparkled like the colour of burnished brass.

8And they had the hands of a man under their wings on their four sides; and they four had their faces and their wings.

9Their wings were joined one to another; they turned not when they went; they went every one straight forward.

[10]As for the likeness of their faces, they four had the face of a man, and the face of a lion, on the right side: and they four had the face of an ox on the left side; they four also had the face of an eagle.

[11]Thus were their faces: and their wings were stretched upward; two wings of every one were joined one to another, and two covered their bodies.

[12]And they went every one straight forward: whither the spirit was to go, they went; and they turned not when they went.

[13]As for the likeness of the living creatures, their appearance was like burning coals of fire, and like the appearance of lamps: it went up and down among the living creatures; and the fire was bright, and out of the fire went forth lightning.

[14]And the living creatures ran and returned as the appearance of a flash of lightning.

[15]Now as I beheld the living creatures, behold one wheel upon the earth by the living creatures, with his four faces.

[16]The appearance of the wheels and their work was like unto the colour of a beryl: and they four had one likeness: and their appearance and their work was as it were a wheel in the middle of a wheel.

[17]When they went, they went upon their four sides: and they turned not when they went.

[18]As for their rings, they were so high that they were dreadful; and their rings were full of eyes round about them four.

[19]And when the living creatures went, the wheels went by them: and when the living creatures were lifted up from the earth, the wheels were lifted up.

[20]Whithersoever the spirit was to go, they went, thither was their spirit to go; and the wheels were lifted up over against them: for the spirit of the living creature was in the wheels.

[21]When those went, these went; and when those stood, these stood; and when those were lifted up from the earth, the wheels were lifted up over against them: for the spirit of the living creature was in the wheels.

[22]And the likeness of the firmament upon the heads of the living creature was as the colour of the terrible crystal, stretched forth over their heads above.

[23]And under the firmament were their wings straight, the one toward the other: every one had two, which covered on this side, and every one had two, which covered on that side, their bodies.

[24]And when they went, I heard the noise of their wings, like the noise of great waters, as the voice of the Almighty, the voice of speech, as the noise of an host: when they stood, they let down their wings.

25 And there was a voice from the firmament that was over their heads, when they stood, and had let down their wings.

26 And above the firmament that was over their heads was the likeness of a throne, as the appearance of a sapphire stone: and upon the likeness of the throne was the likeness as the appearance of a man above upon it.

27 And I saw as the colour of amber, as the appearance of fire round about within it, from the appearance of his loins even upward, and from the appearance of his loins even downward, I saw as it were the appearance of fire, and it had brightness round about.

28 As the appearance of the bow that is in the cloud in the day of rain, so was the appearance of the brightness round about. This was the appearance of the likeness of the glory of the LORD. And when I saw it, I fell upon my face, and I heard a voice of one that spake.